# ఇదో మంచి అవకాశం



– పి.మణికంఠ, డిగ్రీ ద్వితీయ సంవత్సరం, పొన్నలూరు

మాది పొన్నలూరు. వ్యవసాయ కుటుంబం. ఈ ఉద్యోగానికి ఎంపిక కావడం ఆనందంగా ఉంది. పీజీలు చేసిన వారు కూడా ఈ రోజుల్లో మంచి సంస్థలకు ఎంపిక కావడం లేదు. టీఆర్ఆర్‌లో చదువబట్టే ఎంపికయ్యాం. ఉద్యోగంతో పాటు డిగ్రీ తృతీయ సంవత్సరం పూర్తి చేశాను.

# పరిశోధనకు ప్రాధాన్యమిస్తా

– కేవీఎస్ గోపీకృష్ణ, అవనిగడ్డ



నేను డిగ్రీ రెండో సంవత్సరం కృష్ణా జిల్లా అవనిగడ్డలో చదువుతున్నా. పత్రికల్లో వచ్చిన ప్రకటనతో ఉద్యోగ ఎంపికకు వచ్చా ఎంపికైనందుకుసంతోషంగా ఉంది. సంస్థలో పరిశోధనలకు ప్రాధాన్యమిచ్చి మంచి స్థానానికి చేరుతా.

## ఆనందంగా ఉంది



– ఎస్.కె.జమీర్‌బాషా, సింగరాయకొండ

టీఆర్ఆర్‌లో డిగ్రీ రెండో సంవత్సరం చదువుతున్నా. చిన్న వయసులోనే ఉద్యోగం సంపాదించడం ప్రత్యేకంగా ఉంది. పీజీ చదివి సంస్థలో మంచి స్థానాన్ని సంపాదిస్తా. నా ఎంపికకు టీఆర్ఆర్

## పట్టుదలతో నిర్వహిస్తా



– శ్యామల కిరణ్‌కుమార్, కందుకూరు

ఉద్యోగానికి ఎంపిక కావడం ఆనందంగా ఉంది. చేసే పనిలో నిబద్ధత కనబరిచి పట్టుదలతో బాధ్యతలు నిర్వహిస్తా. ప్రస్తుతం డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతున్నా. తల్లిదండ్రులకు భారం కాకుండా ఉండటానికి

# తల్లిదండ్రుల్లో ఆనందం



– పి.సుబ్రహ్మణ్యం, పెద్దపల్లెపాలెం, ఉలవపాడు

మాది మత్స్యకార కుటుంబం. ఉప్పు తయారు చేస్తుంటాం. ప్రాంగణ ఎంపికల గురించి పత్రికల్లో చదివి.. ఉద్యోగం సంపాదించడంఎంతో సంతోషంగా ఉంది. ఉద్యోగం రావడంతో తల్లిదండ్రులు ఎంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. చదువును నిర్లక్ష్యం చేయకుండా సంస్థలో ఉన్నత స్థానానికి ఎదుగుతా.

# చదువుతూనే ఉద్యోగం

□ ప్రాంగణ ఎంపికల్లో రాణించిన డిగ్రీ విద్యార్థులు

కందుకూరు, న్యూస్‌టుడే

జేకేసు శిక్షణ సత్ఫలితాలను ఇస్తోంది. ఎందరో విద్యార్థుల ముంగిళ్లకే ఉద్యోగ అవకాశాలను తీసుకువస్తోంది. దీంతో పేద విద్యార్థులు ఎందరో ఉత్తమ ప్రతిభతో ఉద్యోగ అవకాశాలు అంది పుచ్చుకుంటున్నారు. శుక్రవారం కందుకూరు టీఆర్‌ఆర్ కళాశాలలో నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో పలువురు రెడ్డీస్ ల్యాబ్‌లో ఉద్యోగాలకు ఎంపికయ్యారు. 'న్యూస్‌టుడే' పలకరించగా.. వారు ఇలా ఆనందం వ్యక్తం చేశారు.



ఎంపికల్లో భాగంగా పరీక్ష రాస్తున్న విద్యార్థులు

## 12 మందికి ఎంపిక

కందుకూరు, న్యూస్‌టుడే: స్థానిక టీఆర్‌ఆర్ కళాశాలలో డిగ్రీ చదువుతున్న 12 మంది విద్యార్థులు విశాఖపట్టణంలోని రెడ్డీస్ ల్యాబ్‌లో సాంకేతిక సహాయకులుగా ఎంపికయినట్లు ప్రిన్సిపల్ నరసింహారావు తెలిపారు. శుక్రవారం కళాశాలలో జేకేసీ ఆధ్వర్యంలో ప్రాంగణ ఎంపికలు జరిగాయి. మొత్తం 35 మంది పరీక్షలకు హాజరుకాగా- మౌఖిక పరీక్షకు 24 మంది, మౌఖిక పరీక్ష పూర్తయిన తర్వాత 12 మందిని ఎంపిక చేశారు. ప్రస్తుతం అయిదుగురికి సెప్టెంబరులో నియామక పత్రాలు అందజేస్తున్నట్లు జేకేసీ సమన్వయకర్త రాజగోపాల్, జేకేసీ జిల్లా పరిశీలకులు బాలబ్రహ్మం తెలిపారు. ఎంపికైన వారికి ఏడాదికి రూ.1.30లక్షల వేతనం అందజేయనున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు.

## కొంత నగదు అమ్మకు పంపిస్తా



పొన్నలూరుకు చెందిన పుడిమర్తి మణికంఠ.. శ్రీహరి, సుజాత దంపతుల కుమారుడు. టీఆర్ఆర్‌లో డిగ్రీ పూర్తి చేశాడు. చివరి సంవత్సరంలో కళాశాలలో నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో డాక్టర్ రెడ్డీస్ లాబొరేటరీస్‌కు ఎంపికయ్యాడు. 'విశ్వవిద్యాలయ జట్టు తరఫున హ్యాండ్‌బాల్ పోటీల్లో పాల్గొని రాణించా. పై చదువులు చదవాలని ఉన్నా.. ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ఉద్యోగంలో చేరా. ఏడాదికి రూ.1.4లక్షల జీతంతో వృత్తి జీవితం ప్రారంభించా. నాకొచ్చే జీతంలో కొంత అమ్మకు పంపిస్తున్నా. ఏడాది పూర్తి చేసుకుని రెండో ఏడాది (టెక్నికల్ ట్రైనింగ్)లోకి ప్రవేశించా. హెటిరో డ్రగ్స్ సంస్థ రూ.3.5లక్షలు ఇస్తామంటోంది. ఇదంతా జేకేసీతోనే సాధ్యమైంది. కమ్యూనికేషన్ స్కిల్స్, కంప్యూటర్ శిక్షణ, ఆంగ్లం నైపుణ్యం అభివృద్ధి చెందాయి. విద్యార్థులు జేకేసీని సక్రమంగా సద్వినియోగం చేసుకుంటే.. అదే మనకు ఉద్యోగాన్ని సాధించి పెడుతుంది. ఉద్యోగం చేస్తూనే దూర విద్యలో చదువు పూర్తి చేసి వృక్షశాస్త్ర అధ్యాపకుడిగా స్థిరపడాలనేది నా లక్ష్యం' అంటున్నాడు.

## బ్యాంకు ఉద్యోగం సాధిస్తా



కందుకూరుకు చెందిన ఎస్.కిరణ్‌కుమార్.. నరసింహారావు, మంగమ్మ దంపతుల కుమారుడు. తండ్రి కూరగాయల వ్యాపారం. 'టీఆర్ఆర్‌లో డిగ్రీ ద్వితీయ సంవత్సరంలో ఉండగా డాక్టర్ రెడ్డీస్‌కు ఎంపికయ్యా. కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగోలేక కళాశాల యాజమాన్యం సహకారంతో ఉద్యోగంలో చేరా. ఏడాదిన్నరగా డ్రగ్ తయారీలో కెమికల్ ఆపరేషన్స్ చేస్తున్నా. ప్రస్తుతం ఏడాదికి రూ.1.5లక్షల జీతం తీసుకుంటున్నా. భావ వ్యక్తీకరణ, కెమిస్ట్రీ ఉంటే ప్రాంగణ ఎంపికల్లో సులువుగా కొలువు సాధించవచ్చు. మొదటి ఏడాది నుంచే చక్కని ప్రణాళికతో సిద్ధంగా ఉండాలి. ఎప్పటికైనా బ్యాంకు ఉద్యోగం సాధించాలన్నది నా లక్ష్యం. ఆర్థిక పరిస్థితి మెరుగుపరుచుకుని లక్ష్య సాధనకు కృషి చేస్తా' అని అంటున్నాడు.

## కళాశాల ప్రోత్సాహంతో..



కందుకూరుకు చెందిన జమీర్‌బాష.. జలీల్ బాష, ఆషా దంపతుల కుమారుడు. తండ్రి వ్యవసాయం. 'డిగ్రీ బీజెడ్‌సీ ద్వితీయ సంవత్సరం చదువుతున్నప్పుడే ప్రాంగణ ఎంపికల్లో ఫార్మా సంస్థకు ఎంపికయ్యా. ప్రొడక్షన్ విభాగంలో ఏడాది నుంచి పని చేస్తున్నా. వైద్య విద్య అభ్యసించాలనుకున్నా ఆర్థిక స్థోమత లేక నా కల నెరవేరలేదు. అందుకే ఫార్మ సంస్థలో స్థిరపడాలని నిశ్చయించుకున్నా. ఇప్పుడు నా కుటుంబ ఆర్థిక పరిస్థితి కూడా మెరుగుపడింది. చదువు కొనసాగుతోంది. కళాశాలకు ధన్యవాదాలు. సిగ్గు, భయం విడిచి కుటుంబం కోసం ప్రతి ఒక్కరూ కష్టపడాల్సిందే' అంటున్నాడు.

## సాఫ్ట్‌వేర్ ఉద్యోగం సాధిస్తా



సింగరాయకొండ మండలం పాకల గ్రామానికి చెందిన సుబ్బారావు, సుశీల కుమారుడు గోపికృష్ణ. తండ్రి వ్యవసాయం. కళాశాలలో నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో బీఎస్సీ తృతీయ సంవత్సరం చదువుతూ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్‌కు ఎంపికయ్యాడు. ప్రస్తుతం ఏడాదికి రూ.1.3 లక్షల జీతం తీసుకుంటూ చెన్నైలో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్‌గా ఉద్యోగం చేస్తున్నా. ఇపుడు నా కాళ్లపై నేను నిలబడ్డా. భాషా నైపుణ్యం, భావ వ్యక్తీకరణ నైపుణ్యాలు పెంచుకోవడంతోపాటు వివిధ కంప్యూటర్ కోర్సులు నేర్చుకుని సాఫ్ట్‌వేర్ ఉద్యోగం సాధించాలన్నది నా లక్ష్యం. అందుకు నేను చేస్తున్న ఉద్యోగం ఎంతో కొంత తోడ్పడుతుందని' ఆనందం వ్యక్తం చేస్తున్నాడు.

- కార్పొరేట్‌కు ధీటుగా ప్రాంగణ ఎంపికల ఏర్పాటు
- టీఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్ఫూర్తిపథం

## జేకేసీతోనే సాధ్యమైంది

కందుకూరు బృందావనానికి చెందిన బంగారుబాబు.. నరసింహం, జయమ్మ కుమారుడు. తండ్రి లారీ డ్రైవరు. తల్లి గృహిణి. టీఆర్ఆర్‌లో డిగ్రీ పూర్తి చేసుకుని ప్రస్తుతం ఏడీబీవల్లో అసిస్టెంట్ మేనేజరుగా కొలువు సాధించాడు. డిగ్రీ చివరి ఏడాది గుంటూరులో జరిగిన ప్రాంగణ ఎంపికల్లో పాల్గొని ఉద్యోగానికి ఎంపికయ్యాడు. 'ఇదంతా జేకేజీతోనే సాధ్యమైంది. భావ వ్యక్తీకరణ, భాషా నైపుణ్యాలు, అర్థమెటిక్, రీజనింగ్ అంశాల్లో జేకేసీ ద్వారా పట్టు సాధించవచ్చు విద్యార్థులు వీలైనంతలో జేకేసీని సద్వినియోగం చేసుకోవాలి.



## జేకేసీతోనే సాధ్యమైంది



కందుకూరు బృందావనానికి చెందిన బంగారుబాబు.. నరసింహం, జయమ్మ కుమారుడు. తండ్రి లారీ డ్రైవరు. తల్లి గృహిణి. టీఆర్ఆర్‌లో డిగ్రీ పూర్తి చేసుకుని ప్రస్తుతం ఐడీబీఐలో అసిస్టెంట్ మేనేజరుగా కొలువు సాధించాడు. డిగ్రీ చివరి ఏడాది గుంటూరులో జరిగిన ప్రాంగణ ఎంపికల్లో పాల్గొని ఉద్యోగానికి ఎంపికయ్యాడు. 'ఇదంతా జేకేజీతోనే సాధ్యమైంది. భావ వ్యక్తీకరణ, భాషా నైపుణ్యాలు, అర్థమెటిక్, రీజనింగ్ అంశాల్లో జేకేసీ ద్వారా పట్టు సాధించవచ్చు. విద్యార్థులు వీలైనంతలో జేకేసీని సద్వినియోగం చేసుకోవాలి.

## ఆంగ్ల భాషా నైపుణ్యం అవసరం



సింగరాయకొండ మండలం పాకల గ్రామానికి చెందిన సీ.శ్రీకాంత్.. బ్రహ్మయ్య, రమణమ్మ దంపతుల కుమారుడు. బీకామ్ చివరి సంవత్సరంలో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ మేనేజ్‌మెంట్ నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో శ్రీకాంత్ ఎంపికయ్యాడు. ప్రస్తుతం చెన్నైలో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్‌గా ఉద్యోగం చేస్తున్నా. ఆరు నెలల శిక్షణ పూర్తి చేసుకుని ఇటీవలే క్షేత్రానికి వెళుతున్నా. ప్రస్తుత పరిస్థితులను బట్టి ఉద్యోగం చేయాలంటే ఆంగ్లం అవసరం. ఇందుకోసం డిగ్రీ మొదటి సంవత్సరం నుంచే కసరత్తు ప్రారంభిస్తే ఏదో ఒక ఉద్యోగం వస్తుందని అంటున్నాడు.

కొంత తోడ్పడుతుందని ఆనందం వ్యక్తం చేస్తున్నాడు.

## ఈ ఏడాది మరిన్ని సంస్థలు

ఈ ఏడాది మరిన్ని సంస్థలు ప్రాంగణ ఎంపికలకు రానున్నాయి. గత ఏడాది మొత్తం 72 మంది ఎంపికయ్యారు. ఈ ఏడాది కాగ్నిజెంట్, శ్రీసిటీ తదితర పెద్ద సంస్థలు వస్తున్నాయి. ప్రతి రోజూ ఉదయం తొమ్మిది గంటల నుంచి పది గంటల వరకూ, సాయంత్రం 5 గంటల నుంచి ఆరు గంటల వరకూ అర్థమెటిక్, రీజనింగ్, సాఫ్ట్ స్కిల్స్, కంప్యూటర్ నైపుణ్యాలపై శిక్షణ ఇస్తున్నాం. కళాశాలలోని అన్ని కంప్యూటర్లకు అంతర్జాల సౌకర్యం ఉంది. ప్రిన్సిపల్ సమీరా బేగం సహకారంతో ఈ ఏడాది టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్‌తో ఒప్పందం కుదుర్చుకున్నాం. కళాశాలలో ఏడుగురు అధ్యాపకులు ఉపాధి నైపుణ్యాలపై శిక్షణ ఇస్తారు. 50 మంది విద్యార్థులను ఎంపిక చేసి శిక్షణ ఇస్తాం. విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉజ్వల భవిష్యత్తు సొంతం చేసుకోవాలి.

– రాజగోపాల్, ఎన్.వి.రమణ, నాగేంద్ర, అధ్యాపకులు

చక్కటి ప్రణాళిక.. సడలని పట్టుదలతోపాటు లక్ష్యాన్ని చేరుకోవాలన్న ఆకాంక్ష ఉంటే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించడం పెద్ద కష్టమేమీ కాదని నిరూపిస్తున్నారు కందుకూరు టీఆర్ఆర్ ప్రభుత్వ కళాశాల విద్యార్థులు. చదివేది ప్రభుత్వ కళాశాలలో అయినా.. ఉన్న వనరులను సమర్థంగా సద్వినియోగం చేసుకుంటే చదువు పూర్తికాక ముందే ఉద్యోగం సాధించవచ్చని రుజువు చేశారు. కళాశాలలోని జేకేసీ ఆధారంగా ప్రాంగణ ఎంపికల్లో గత ఏడాది 72 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికవగా- ఈ ఏడాది మరిన్ని కంపెనీలు కళాశాలలో ప్రాంగణ ఎంపికల నిర్వహణకు ముందుకొస్తున్నాయి. గత ఏడాది జరిగిన ఎంపికల్లో వివిధ సంస్థల్లో కొలువు సాధించి జీవితాలను చక్కదిద్దుకున్న యువకుల స్ఫూర్తిదాయక మనోగతం..

- న్యూస్‌టుడే, కందుకూరు పట్టణం

# అక్షర నెలవు ఆకాంక్షల కొలువు



అని కృషి చేస్తున్నా. జీవితంలో

- కార్పొరేట్‌కు ధీటుగా ప్రాంగణ ఎంపికల ఏర్పాటు
- టీఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్ఫూర్తిపథం

## ప్రోత్సాహంతో..

దంపతుల కుమారుడు. తండ్రి వ్యవసాయం. ...డే ప్రాంగణ ఎంపికల్లో ఫార్మా సంస్థకు ఎంపి... చేస్తున్నా. వైద్య విద్య అభ్యసించాలనుకున్నా... ఫార్మా సంస్థలో స్థిరపడాలని నిశ్చయించుకున్నా... ...ంది. చదువు కొనసాగుతోంది. కళాశాలకు ధన్య... ఎక్కడైనా కష్టపడాల్సిందే' అంటున్నాడు.



## సాఫ్ట్‌వేర్ ఉద్యోగం సాధి...

సింగరాయకొండ మండలం పాకల గ్రామానికి చెందిన సుబ్బారావు, సుశీల కుమారుడు గోపీకృష్ణ. తండ్రి వ్యవసాయం. కళాశాలలో నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో బీఎస్సీ తృతీయ సంవత్సరం చదువుతూ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్‌కు ఎంపికయ్యాడు. 'ప్రస్తుతం ఏడాదికి రూ.1.3... లక్షల జీతం తీసుకుంటూ చెన్నైలో మా... టింగ్ ఎగ్జిక్యూటివ్‌గా ఉద్యోగం చేస్తున్నా... నిలబడ్డా. భాషా నైపుణ్యం, భావ వ్యక్తీక... తోపాటు వివిధ కంప్యూటర్ కోర్సుల... సాధించాలన్నది నా లక్ష్యం. అందుకు... కొంత తోడ్పడుతుందని' ఆనందం వ్యక్త...

ఈ ఏడాది మరిన్ని సంస్థలు ప్రా... గత ఏడాది మొత్తం 72 మంది ఎ... బిఎం, శ్రీసిటీ తదితర పెద్ద సంస్థ... ఉదయం తొమ్మిది గంటల నుంచి ... 5 గంటల నుంచి ఆరు గంటల వర...

నిరాశకు చోటివ్వకు. ప్రగతి పథంలో నిరాశను మించిన శత్రువు లేదు - రామకృష్ణ పరమహంస

## మంచి మాటలు

# అక్షర నెలవు
# ఆకాంక్షల కొలువు

● ... ప్రాంగణ ఎంపికల ...

● ... డిగ్రీ కళాశాల ...

### ... ఉద్యోగం సాధిస్తా

### కళాశాల ప్రోత్సాహంతో..



### సాఫ్ట్‌వేర్ ఉద్యోగం సాధిస్తా

### ఆంగ్ల భాషా నైపుణ్యం అవసరం

### ఈ ఏడాది ... సంస్థలు

